



# వార్త మిర్రర్

బుధవారం

01 జూలై 2026

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# 60 కోట్ల రూపాయలతో సిమెంట్ వ్యాపారి ఫరార్




## - సిపి సుమతి కి బాధితుల ఫిర్యాదు
## - వందమంది బాధితులకు కుచ్చుటోపి
## - లబోదిబో మంటున్న బాధితులు
## - నమ్మించి నట్టేట ముంచాడు

కాప్రా, వార్త మిర్రర్, జూన్ 30 : కాప్రా సర్కిల్ చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భగవాన్ కాలనీలో నివాసముంటున్న పబ్బ చంద్రశేఖర్ గుప్తా సుమారు 60 కోట్ల రూపాయలతో పరారయ్యారు. సుమారు 80 మంది బాధితులు మంగళవారం మల్కాజ్గిరి కమిషనర్ సుమతిని కలిసి వినతిపత్రం సమర్పించారు. బాధితుల వివరాల ప్రకారం మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, సిద్దిపేట్ ,యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట, జనగాం తదితర చెందిన ప్రాంతాలకు చెందిన 80 మంది బాధితులు సిపి కార్యాలయానికి విచ్చేశారు. వివిధ కారణాలతో కొందరి దగ్గర వడ్డీల ఆశ చూపి, ఇంకొందరి దగ్గర చేబదులుగా, ఇంటి నిర్మాణం కోసం, కూతురు వివాహం కోసం, తండ్రి చికిత్స కోసం పలు కారణాలు చెబుతూ బాధితుల నుంచి దాదాపు 60 కోట్ల రూపాయలు పైగా డబ్బులు వసూలు చేసి పరారయ్యాడు. పబ్బ చంద్రశేఖర్ (50) భగవాన్ కాలనీ లో నివాసం ఉంటున్నాడు. గత 30 సంవత్సరాలుగా శ్రీ వెంకటేశ్వర మార్కెటింగ్ పేరుతో సిమెంట్ డిస్ట్రిబ్యూటర్ గా వ్యాపారం చేస్తూ అందరికీ సుపరిచితుడు. ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) లో గత 13 సంవత్సరాలుగా వివిధ హోదాలో పనిచేశాడు. అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయని, కూతురు వివాహం కుదిరిందని, తండ్రి చికిత్స కోసం డబ్బులు కావాలని, ఒకరికి తెలియకుండా ఒకరి వద్ద నుంచి చేయి బదులుగా డబ్బులు తీసుకున్నారు. భగవాన్ కాలనీలో సుమారు 300 గజాలలో ఇంటి నిర్మాణం చేస్తున్నానని అందుకు డబ్బులు కావాలని,సిమెంట్ కంపెనీలకు ఈ నెలలో డబ్బులు డిపాజిట్ చేస్తే తనకు కొన్ని స్కీములు వర్తిస్తాయని, 50 లక్షల రూపాయలు జిఎస్టి చెల్లిస్తే మూడు కోట్లు రిలీజ్ అవుతాయని ప్రాధేయపడి మరి కొందరి వద్ద వడ్డీ ఆశ చూపి సుమారు 50 కోట్ల రూపాయలను అప్పుగా తీసుకున్నాడు. ఈనెల 22వ తేదీ నుంచి ఫోన్ స్విచాఫ్ చేసి ఎవరికీ అందుబాటులో లేకుండా పోయాడు. అతను అతని భార్య స్వప్న కనిపించడం లేదు. ఇద్దరు కూతుర్లను వాళ్ళ తమ్ముడు ఇంటి వద్ద వదిలేసి వెళ్ళాడు. ఇంటికి తాళం వేసి ఉంది. కూతుర్లను వాకబు చేయగా స్విట్జర్లాండ్ ట్రిప్ కు వెళ్లారని సమాచారం ఇచ్చారు. మానవతా దృక్పథంతో కొందరు బాధితులు తెలిసిన వాళ్ళ వద్ద నుంచి డబ్బులు తీసుకువచ్చి మరీ ఇచ్చారు. ఇంట్లో శుభకార్యానికి పనికి వస్తాయి అనుకున్న డబ్బులను సైతం కల్లబొల్లి మాటలు చెప్పి రెండు మూడు రోజుల్లో ఇస్తానని తీసుకున్నాడు. మరికొందరు వడ్డీ వస్తుందని దాంతో పిల్లల ఫీజులు, ఇంటి ఖర్చులు సరి పెట్టుకోవచ్చని ఆశపడి ఇచ్చిన వాళ్ళు ఉన్నారు. పబ్బ చంద్రశేఖర్ మోసపూరితమైన మాటలు నమ్మి సుమారు 80 మంది బాధితులు ఆర్థికంగా నష్టపోయారు. బాధితులందరికీ తగిన న్యాయం చేయాలని సిపి సుమతిని కోరారు. మేడ్చల్, రంగారెడ్డి, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట్



,వరంగల్, కరీంనగర్ ,హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన బాధితులు పెద్ద ఎత్తున కమిషనర్ కార్యాలయానికి తరలివచ్చారు. బాధితుల తరపున ఆల్ ఇండియా ఆర్యవైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కమిషనర్ సుమతి ని కలిసి బాధితులకు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని సిపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తారకేష్, ముత్యాలు, రావికంటి వెంకటేష్, తిరుమలేష్, గంగిశెట్టి రఘు, కటకం శ్రీనివాస్, బెల్దే నర్సింగ్ రావు, చింతల రజనీకాంత్, గిన్నెం వేణు, రవి ప్రకాష్, ఉట్కూరి రామారావు, దశరథ, కొత్త ప్రేమ్ కుమార్, నర్సింగ్ రావు, చందా సుధాకర్, తీరాల రమేష్, జి. కృష్ణమూర్తి, కర్ణాకర్, బిల్దే భగవాన్ తదితరులు పాల్గొన్నారు.





Date: 30-06-2026

To

The Honorable Commissioner of Police, Malkajgiri, Ms. Sumathi (IPS):

Subject: Regarding an individual who absconded after collecting over ₹50 crore from approximately 80 people—some through promises of interest returns and others through personal loans—under various pretexts.

***

Madam,

The individual in question is Pabba Chandrasekhar (50), son of Lakshmaiah, a resident of Bhagavan Colony, Chakripuram, Kushaiguda. He was well-known in the area, having run a cement dealership under the name 'Sri Venkateswara Marketing' for the past 30 years; he also served as the General Secretary of the All India Vysya Federation (AIVF). We have known him for about three decades. He borrowed money from various individuals—without disclosing the loans to one another—by citing urgent family needs, such as his daughter's wedding or his father's medical treatment. He also solicited funds by claiming he was building a house on a 300-square-yard plot in Bhagavan Colony, stating that depositing money with cement companies would make him eligible for specific schemes, or claiming that paying ₹50 lakh in GST would unlock a release of ₹3 crore. Additionally, he borrowed money from others by promising attractive interest returns, amassing a total of approximately ₹50 crore. Since the 22nd of this month, his phone has been switched off, and he has become unreachable. Both he and his wife are missing; he left his two daughters at his younger brother's house before leaving. When inquiries were made about them, false information was provided stating that they had gone on a trip to Switzerland. Out of compassion, some victims even borrowed money from acquaintances to hand over to him. He obtained funds—even money set aside for auspicious family occasions—by spinning tall tales and promising repayment within two or three days. Others handed over money hoping to earn interest that could cover their children's school fees and household expenses. Two mobile phone numbers associated with Pabba Chandrasekhar—98663 34655 and 92468 34655—are currently unreachable. Approximately 80 victims suffered financial losses after trusting Pabba Chandrasekhar's deceitful words. We earnestly request that appropriate justice be rendered to all the victims.

Yours faithfully,

# 'పుట్టుకతో పౌరసత్వం' సబబే

- ఈ దేశంలో జన్మించిన ప్రతి ఒక్కరూ ఇక్కడి పౌరులే
- అమెరికా సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు
- ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు కొట్టివేత
- అది రాజ్యాంగ విరుద్ధమని న్యాయస్థానం స్పష్టీకరణ
- అమెరికాలో నివసిస్తున్న విదేశీయులకు భారీ ఊరట



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసల విధానానికి దేశ అత్యున్నత న్యాయస్థానంలో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. అమెరికాలో నివసిస్తున్న విదేశీయులకు భారీ ఊరట లభించింది. అమెరికా గడ్డపై జన్మించినవారికి



# సులభతర జీవనం.. వాణిజ్యం

- వీటి లక్ష్యసాధన కోసం నిబంధనలను సడలిద్దాం.. సంస్కరణలు తెద్దాం
- ప్రభుత్వంలోని కీలక శాఖల కార్యదర్శులకు మోదీ ఉద్బోధ
- ఈ దిశగా చేపడుతున్నచర్యల పురోగతిపై సమీక్ష
- మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఊహాగానాల వేళ భేటీపై సర్వత్రా ఆసక్తి

న్యూఢిల్లీ: దేశంలో సులభతర వాణిజ్యం, ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి బాటలు పరిచేలా నిబంధనల సడలింపుతోపాటు ఆ మేరకు సంస్కరణలు తీసుకురావాలని ప్రధాని మోదీ ఉపదేశించారు. సెషెల్స్ దేశ పర్యటన ముగించుకుని వచ్చిన మరుసటి రోజే మోదీ అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాల కార్యదర్శులతో

# అఖిలపక్ష పోరాటానికి తొలి విజయం

### చౌటుప్పల్‌లో మౌంట్ లిటెరా జీ స్కూల్ సీజ్

### నిబంధనలు ఉల్లంఘిస్తే ఏ ప్రైవేట్ పాఠశాలనైనా వదలం విద్యార్థి, యువజన సంఘాల హెచ్చరిక






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 30

ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ నడుస్తున్న చౌటుప్పల్ మండలం లోని మౌంట్ లిటెరా జీ స్కూల్‌ను మండల విద్యాధికారి సీజ్ చేయడం అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఐక్య పోరాటానికి దక్కిన తొలి విజయమని నాయకులు పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమాలు, అధిక ఫీజుల దోపిడీ, అనుమతులు లేని తరగతుల నిర్వహణపై అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇటీవల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, అధికారులకు వినతిపత్రం సమర్పించినా స్పందన కరువైంది. దీంతో ఆగ్రహించిన విద్యాసంఘాల నాయకులు మంగళవారం మౌంట్ లిటెరా జీ స్కూల్ ఎదుట భారీ ధర్నాకు దిగారు. ఉద్యమం ఉధృతం కావడంతో దిగివచ్చిన మండల విద్యాధికారి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలను గుర్తిస్తూ పాఠశాలను సీజ్ చేశారు.?ఈ సందర్భంగా నాయకులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్, దిండు భాస్కర్, నలపరాజు రమేష్, పల్లె మధు, కొండూరు వెంకన్న, బండి గారి శ్రీధర్ గౌడ్, పబ్బు వంశీ, తిగుళ్ల శీను, ఒంటెద్దు లింగస్వామి, ఖయ్యూం, రాఘవ మాట్లాడుతూ.. విద్యను వ్యాపారంగా మార్చిన యాజమాన్యాలకు ఇది గట్టి హెచ్చరిక అని పేర్కొన్నారు. బలవంతపు పుస్తకాలు, యూనిఫాంల పేరిట దోపిడీ చేస్తే ఊరుకునేది లేదన్నారు. మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక తనిఖీలు జరిపి, నిబంధనలు పాటించని వాటి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు అడ్డుకట్ట పడేవరకు తమ ఉద్యమం ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నబోయిన సూర్య, పందుల శరత్, గట్టు పవన్, సన్నీ, సాయి కిరణ్, కొప్పు రామకృష్ణ, నవీన్, భాను, శివ, శైలేందర్, ప్రవీణ్, మనోజ్, సుకుమార్ రెడ్డి, సాయి, రాకేష్, ఇర్ఫాన్, ప్రమోద్, అఖిల్ తదితర అఖిలపక్ష విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యాదాద్రి జిల్లాలో "ఆపరేషన్ ముస్కాన్--2026"పై పోలీసు అధికారులకు అవగాహన సమావేశం

### వ్యాపార సముదాయాల్లో బాల కార్మికులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని- జిల్లా ఎస్పీ సూచన.!







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆపరేషన్ ముస్కాన్--2026 నిర్వహణపై పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన, నిరాశ్రయులైన మరియు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను గుర్తించి రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని పరిశ్రమలు, హోటళ్లు, దుకాణాలు, నిర్మాణ ప్రదేశాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు శాఖ, కార్మిక శాఖ, బాలల సంక్షేమ శాఖతో పాటు సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేయాలని ఎస్పీ గారు ఆదేశించారు. చిన్నారుల హక్కులను పరిరక్షిస్తూ, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సున్నితంగా వ్యవహరించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్--2026 కార్యక్రమం 2026 జూలై 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, డీసీఆర్‌బీ సీఐ హనుమంత్ నాయక్, కార్మిక శాఖ అధికారులు, అలాగే ఆపరేషన్ ముస్కాన్ బృందం సభ్యులు పాల్గొన్నారు

# అనాధ పిల్లల సమక్షంలో గునికాకు జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన- డా, కపిల్ కుమార్ అగర్వాల్





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరోకృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ ఆదేశాలతో గునికాకు జన్మదిన వేడుకలను అనాధ పాఠశాలలో ఘనంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు అన్నప్రసాద విత్తరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ గూనికాకు పై దేవుడు ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని. వారి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, ప్రేమ, విజయాలు సిద్ధించాలని. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నతుడిగా ఎదగాలని కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని జీవితంలో సుఖసంతోషాలతో, ఐశ్వర్యాలతో మంచి ఆరోగ్యంతో నిలవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్, సమితి అధికారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ మెట్రోకు కొత్త దారి.. కేంద్ర-రాష్ట్రాల ఉమ్మడి అడుగులు

పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కూడా చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయని వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కేంద్రంతో సమన్వయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఇక మెట్రో ఫేజ్-1కు సంబంధించి రుణ వ్యవహారాలపై కూడా కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రాజెక్టులో ఈక్విటీ షేర్ కొనుగోలుకు రూ.1,461.47 కోట్లు, అప్పుల రీఫైనాన్సింగ్‌కు రూ.13,538.53 కోట్లు కలిపి మొత్తం రూ.15 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్‌ఎఫ్‌సీ)తో చర్చలు జరిపింది. అయితే నిర్ణయించిన గడువులోగా మొదటి విడత రుణం విడుదల కాకపోవడంతో అనిశ్చితి నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన సమావేశంలో ముందుగా మెట్రో ఫేజ్-1 వాస్తవ విలువను అంచనా వేయాలని నిర్ణయించారు. ఎస్‌బీఐ క్యాప్స్ నివేదిక ఆధారంగా రుణదాత సంస్థను ఎంపిక చేయనున్నారు. భవిష్యత్తులో ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి రుణం తీసుకోవాలా లేదా ఇతర ఆర్థిక సంస్థలను ఎంపిక చేయాలా అన్న అంశంపై కేంద్రం, రాష్ట్రం సంయుక్తంగా నిర్ణయం తీసుకోనున్నాయి. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ--ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) నమూనాలో నిర్మితమైన హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు 2017లో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఎల్‌అండ్‌టీ సంస్థ నిర్మాణం, నిర్వహణ చేపట్టిన ఈ ప్రాజెక్టు కోవిడ్ అనంతరం ఎదురైన ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కొత్త నిర్వహణ నమూనా అవసరమైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో తెలంగాణ ప్రభుత్వం మెట్రో ఫేజ్--1ను తన ఆధీనంలోకి తీసుకుంది. ఇప్పుడీ ప్రాజెక్టును జైపూర్ నమూనాలో కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంతో నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. జైపూర్‌లో మెట్రో వ్యవస్థ ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగినా, తరువాత కేంద్ర మెట్రో విధానానికి అనుగుణంగా కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సంస్థగా మారింది. ప్రస్తుతం అక్కడ ఫేజ్--2 విస్తరణ పనులు 50:50 భాగస్వామ్యంతో కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో కూడా అదే తరహా నమూనా అమలైతే మెట్రో విస్తరణకు అవసరమైన నిధులు, సాంకేతిక సహకారం, పరిపాలనా సమన్వయం మరింత బలోపేతం కానున్నాయి. నగర రవాణా వ్యవస్థను మరింత విస్తరించేందుకు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడానికి ఈ నిర్ణయాలు కీలక మలుపుగా మారనున్నాయని అధికారులు భావిస్తున్నారు.

## కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు!

మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్ర అత్యున్నత పరిపాలనా పదవికి సంజయ్ జాజు పేరు దాదాపు ఖరారైనట్లు ఉన్నతస్థాయి వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కె. రామకృష్ణారావు పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సీఎస్ ఎంపికపై గత కొంతకాలంగా ఉత్కంఠ కొనసాగుతోంది. 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారులు జయేశ్ రంజన్, వికాస్‌రాజ్ పేర్లు ప్రధానంగా వినిపించాయి. వీరిద్దరిలో ఒకరికి అవకాశం లభించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు భావించాయి. అయితే అనూహ్యంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న సంజయ్ జాజును తెలంగాణ కేడర్‌కు తిరిగి పంపాలని కోరడం పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశమైంది. కేంద్రం కూడా ఈ ప్రతిపాదనకు వెంటనే ఆమోదం తెలపడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు మరింత బలం చేకూరినట్లు భావిస్తున్నారు. ఈ పరిణామం రాష్ట్ర పాలనా వ్యవస్థలో కొత్త దిశను సూచిస్తోందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. సంజయ్ జాజు దాదాపు 12 సంవత్సరాల తర్వాత సొంత కేడర్‌కు తిరిగి వస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఆయన కేంద్ర సర్వీసులకు వెళ్లి వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు. అంతకుముందు సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ఆయన పలు కీలక పదవులను విజయవంతంగా నిర్వహించారు. ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శిగా, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా, విశాఖపట్టణం కమిషనర్‌గా, పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా, సహాయ పునరావాస శాఖ కమిషనర్‌గా, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి శాఖ కమిషనర్‌గా, ఏపీఐఐసీ ఉపాధ్యక్షుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా సేవలందించారు. పరిపాలనా అనుభవం, విధానాల రూపకల్పనలో నైపుణ్యం, కేంద్ర-రాష్ట్ర స్థాయిలలో పనిచేసిన అనుభవం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను తిరిగి కేడర్‌కు పిలిపించుకోవడం వెనుక వ్యూహాత్మక ఆలోచన ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాబోయే సంవత్సరాల్లో రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాల విస్తరణ, పెట్టుబడుల ఆకర్షణ, పరిపాలనా సంస్కరణలు వంటి కీలక అంశాల అమలులో అనుభవజ్ఞుడైన అధికారిని నియమించాలని ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. సంజయ్ జాజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తే 2029 ఫిబ్రవరి వరకు పదవిలో కొనసాగే అవకాశం ఉంది. దీర్ఘకాలం పాటు సీఎస్‌గా సేవలందించే అవకాశం ఉండటంతో పరిపాలనా వ్యవస్థలో స్థిరత్వం, సమన్వయం పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన కీలక పాత్ర పోషించనున్నారని అంచనా వేస్తున్నారు. సంజయ్ జాజు రాకతో రాష్ట్ర పాలనా వ్యవస్థలో మరిన్ని కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల బదిలీలు, శాఖల పునర్వ్యవస్థీకరణ, పరిపాలనా ప్రాధాన్యతల్లో మార్పులు వంటి అంశాలపై కూడా త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ పరిపాలనలో కొత్త అధ్యాయానికి ఇది నాంది కావచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## విరిసిన పద్మాలు

గుర్తింపు లభించింది. అలాగే పశుసంవర్ధక రంగంలో విశేష సేవలు అందించిన మామిడి రమారెడ్డికి ప్రకటించిన పద్మశ్రీ పురస్కారాన్ని ఆయన తరఫున భార్య శ్యామలారెడ్డి స్వీకరించారు. భారతీయ సినీ రంగానికి చెందిన మరికొందరు ప్రముఖులు కూడా ఈ వేడుకలో సత్కారం అందుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమలో అగ్రనటుడిగా దశాబ్దాలుగా విశేష గుర్తింపు పొందిన మమ్ముట్టిని కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో గౌరవించింది. తన అద్భుత నటనతో దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారం లభించింది. భారతీయ సినిమా అభివృద్ధికి వారి కృషిని కేంద్రం గుర్తించింది. క్రీడారంగంలో భారత క్రికెట్‌కు విశేష సేవలు అందించిన జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో అనేక విజయాలను అందించి భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయ క్షణాలను అందించిన ఆయన సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. ప్రపంచ క్రికెట్‌లో భారత ప్రతిష్ఠను మరింత పెంచిన క్రీడాకారుడిగా రోహిత్ శర్మ ప్రత్యేక గుర్తింపు పొందారు. పద్మ పురస్కారాలు కేవలం వ్యక్తిగత గౌరవాలే కాకుండా దేశాభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిన వ్యక్తుల సేవలకు దేశం అందించే కృతజ్ఞతా చిహ్నమని కార్యక్రమంలో పలువురు అభిప్రాయపడ్డారు. వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన వ్యక్తులను ప్రోత్సహిస్తూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా ఈ అవార్డులు నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

### హర్మూజ్ జలసంధిలో రికార్డు స్థాయిలో ఆయిల్ రవాణా: ట్రంప్

భవిష్యత్తులో అత్యున్నత స్థాయి అణు తనిఖీలకు ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యకలాపాలపై పారదర్శకతకు ఇది భరోసా ఇస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఇరాన్ ఈ నిబంధనలకు కట్టుబడి ఉండకపోతే, తదుపరి చర్చలకు తావుండదని హెచ్చరించారు. ఇరాన్ చేసిన కొన్ని ప్రతిపాదనల ప్రాతిపదికన, ఎలాంటి దిగ్బంధనం లేకుండా హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు తాను అంగీకరించినట్లు ట్రంప్ వివరించారు. ఒకవేళ తిరిగి దిగ్బంధనాన్ని విధిస్తే నౌకల రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోతాయని, అయితే ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అటువంటి అవసరం రాకపోవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందంలో భాగంగా అమెరికా విడుదల చేసే నిధులను ఇరాన్ కేవలం ఆహారం, వైద్య సామగ్రి వంటి అత్యవసరాల కోసమే వినియోగించగలదని, వాటిని కూడా కేవలం అమెరికా నుంచే కొనుగోలు చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ సముద్ర వాణిజ్యంలో దాదాపు 20 శాతం చమురు రవాణా సౌదీ అరేబియా, యూఏఈ, ఇరాక్ వంటి దేశాల నుంచి హర్మూజ్ జలసంధి ద్వారానే సాగుతుంది. గత కొంతకాలంగా ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలు, దిగ్బంధనాల కారణంగా ఈ మార్గంలో చమురు సరఫరాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడి ధరలు పెరిగాయి. అయితే, తాజా ఒప్పందంలో భాగంగా అణు తనిఖీలకు ఇరాన్ సమ్మతించడంతో ప్రాంతీయ ఉద్రిక్తతలు సద్దుమణిగాయి.

## మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు: కేటీఆర్

### రాష్ట్రంలో ప్రస్తుతం ఆర్‌ఆర్ ట్యాక్స్ నడుస్తోందని ఆరోపణ

### రియల్ ఎస్టేట్ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసిందని విమర్శ

### మెట్రో వ్యవహారంలో రేవంత్, కిషన్‌రెడ్డి నాటకాలు ఆడుతున్నారని వ్యాఖ్య

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మంగళవారం మియాపూర్‌లో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాహుల్--రేవంత్‌రెడ్డి ట్యాక్స్ నడుస్తోందని ఆరోపించారు. కొందరు ఐఏఎస్ అధికారులు దళారులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. హైదరాబాద్ మెట్రోకు సంబంధించిన భూములు, అప్పుల వ్యవహారంపై ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించిన కేటీఆర్, ప్రజలపై వేల కోట్ల రూపాయల భారం మోపారని ఆరోపించారు. మెట్రో విస్తరణ అంశంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిసి రాజకీయ నాటకాలు ఆడుతున్నారని వ్యాఖ్యానించారు. మహిళలకు ఎన్నికల హామీగా ప్రకటించిన నెలకు రూ.2,500 సాయాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసిన ఆయన, ఇప్పటివరకు బకాయిగా ఉన్న మొత్తాన్ని జమ చేయాలని కోరారు. హామీ ప్రకారం మొత్తం చెల్లిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయి నుంచి ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మండల ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడిగా మహమ్మద్ అజీమ్ పాషా



నాచారం, జూన్ 30 వార్త మిర్రర్ :

అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎస్ ఎఫ్) ఉప్పల్ మండల అధ్యక్షుడిగా నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ కు చెందిన మహమ్మద్ అజీమ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అన్వర్ నూతన కమిటీని ఎన్నుకున్నారు ఏఐఎస్ఎఫ్ కు ఆకర్షితులై అజీమ్ పాషా అనేక విద్యా రంగ పోరాటాలలో పాల్గొన్నారని, ఈ నేపథ్యంలో లొనే నిన్న జరిగిన మహాసభలో అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అజీమ్ పాష మాట్లాడుతూ ఉప్పల్ మండలంలో నెలకొన్న విద్యా రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ కార్యదర్శి మహేష్ కుమార్, ఉపాధ్యక్షులు కిరణ్, అరవింద్, ఆశ్రఫ్, కిరణ్, సహాయ కార్యదర్శులు సాజల్, ఇర్ఫాన్, అలీ, భరత్ లతో పాటు కౌన్సిల్ సభ్యులుగా ఉదీప్, బన్నే, సాయి, యోగి, అవినాష్, దీపక్, పవన్, ఆటీఫ్, షోయిబ్ లతో పాటు 20మందిని ఎన్నుకున్నారు.




# చట్టాలపై అవగాహన అవసరం

## -- సీనియర్ సివిల్ జడ్జి ముదిగొండ రాజు

కల్వకుర్తి, జూన్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి:–

చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి ముదిగొండ రాజు అన్నారు. వెల్దండ మండలంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత భారత రాజ్యాంగాన్ని చదవాలని, పిల్లలకు మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పరిమితం చేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. బాల కార్మికత్వాన్ని నిర్మూలించి పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపాలని, పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సివిల్ వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ న్యాయమూర్తి ముదిగొండ రాజును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. మల్లేష్, సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై యుగేందర్ రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.




# పిసిసి లేబర్ సెల్ నూతన నియామకాలు....

### టిపిసిసి లేబర్ సెల్ ఇంచార్జ్ సంగిశెట్టి జగదీశ్వర్ రావు మరియు ఛైర్మన్ రాంబాగ్ ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు పిసిసి లేబర్ సెల్ నూతన నియామకాలు...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : టిపిసిసి రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి నివాసంలో నూతన నియామకాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్ నేతృత్వంలో మాదాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షురాలుగా ఎన్ శ్రీజరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా శశిరేఖ, చందానగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలుగా నాజియా బేగం, మాదాపూర్ డివిజన్ సెక్రటరీలుగా మోహన్, చైతన్యలకు నియామక పత్రాలను అందజేశారు.. ఈ యెక్క కార్యక్రమంలో జీహెచ్ఎంసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి చందానగర్ డివిజన్ అధ్యక్షురాలు పి. శాంత , ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు జి. రవి ,మియాపూర్ డివిజన్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి , వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు తీసుకున్న నాయకులు, నాయకురాళ్ళు మా మీద నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.




# తార్నాకలో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన రామేశ్వర్ గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 30: తార్నాక డివిజన్ పరిధిలోని లాలాపేట్, తార్నాక ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకుడు రామేశ్వర్ గౌడ్ విస్తృతంగా పర్యటించి, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో సర్ కార్యక్రమం ఏ విధంగా కొనసాగుతోందో స్థానిక నాయకులు, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, అవసరమైన పత్రాలు సమర్పించి ఓటరు వివరాలను సరిచేసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు రామేశ్వర్ గౌడ్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు జింకల మల్లేష్, గుండెల్లి మధుకర్, సీహెచ్ సునీల్ ముదిరాజ్, శ్యామ్ వరికుప్పల, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ రద్దు చేయాలి..

# .....రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వాలి....

### ఓయూ జేఏసీ, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ డిమాండ్







సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 30 : కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్న మొత్తం ప్రక్రియను రద్దు చేయాలని ఓయూ జేఏసీ, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ డిమాండ్ చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరాయి. ఈ డిమాండ్లతో మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ప్రధాన గ్రంథాలయం నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు ఓయూ జేఏసీ, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో భారీ నిరుద్యోగుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకులు జార్జిరెడ్డి, ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్. నాగేశ్వరరావు, ఎన్. సుమంత్, కె. స్వాతి మాట్లాడుతూ 2023లో చేపట్టిన కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నకిలీ ధ్రువపత్రాలు, తప్పుడు పత్రాల ఆధారంగా పలువురు క్రమబద్ధీకరణ పొందారని, ఇందులో అధికారుల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. మొత్తం ప్రక్రియపై నిష్పక్షపాత విచారణ జరిపి, అవసరమైతే క్రమబద్ధీకరణను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంట్రాక్ట్ లెక్చరర్లకు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులకు తుది తీర్పు వచ్చే వరకు వేతన పెంపులు మంజూరు చేయరాదని కూడా వారు కోరారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటికీ నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదని వారు విమర్శించారు. పోలీసు శాఖలో సుమారు 20 వేల ఖాళీలు ఉన్నాయని అధికారులు చెబుతున్నప్పటికీ, ప్రభుత్వం కేవలం ఐదు వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వాలని భావించడం నిరుద్యోగుల పట్ల అన్యాయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని అన్ని ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, అలాగే ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను కూడా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం చేయకపోతే, కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణను రద్దు చేయకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం నిరుద్యోగుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేదాంత్ మౌర్య, రంజిత్ రెడ్డి, విజయ్, చేతన్, బాలకృష్ణ, శ్రీను, నూతన్, రమేష్, అజయ్, మనోహర్, దివ్య, ప్రసన్న, అనురాధతో పాటు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# లాలాపేటలో ఎస్ఐఆర్ డ్రైవ్‌ను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ జ్యోతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 30: లాలాపేట హౌసింగ్ బోర్డ్ కాలనీలోని బూత్ నంబర్--95 పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మెట్టుగూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ ఇంచార్జ్, బీఆర్ఎస్ యువజన విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెల్లి నాగరాజు గౌడ్ కూడా పాల్గొన్నారు. తనిఖీలో భాగంగా ఎన్యుమరేషన్ ప్రక్రియ, ఓటర్ల వివరాల నమోదు, ఇంటింటి సర్వే నిర్వహణ తీరును డిప్యూటీ కమిషనర్ పరిశీలించి బీఎల్ఓలు, బీఎల్ఏలతో మాట్లాడారు. ఓటర్ల వివరాలను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కూరెల్లి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా రూపొందించేలా ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరిని నమోదు చేయాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలను సమర్పించి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీలో బీఆర్ఎస్ యువజన నాయకుడు తీగుళ్ల కిషోర్ గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణ (ఎస్ఐర్) కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ....

మాదాపూర్ వార్త మిర్రర్ :

మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టలబేగంపేట్ లో మంగళవారం ఇంటింటికి తిరుగుతు ఓటరు నమోదు, సవరణ గణన ఫారాలను అందజేసిన బీఎల్ఓ అధికారులు అనంతరం ఆ పత్రంలో ఉన్న వివరాలను నమోదు చేసి మరుసటి రోజు అందజేయాలని ఓటర్లకు తెలియజేసిన బీఎల్ఎలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒకరు తమ ఓటు హక్కును సరిచూసుకోవాలని, అర్హులైన వారందరు ఓటరుగా నమోదయ్యేలా చూడాలని వారు అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఓటరు జాబితా నమోదు, సవరణ ప్రక్రియ నిర్వహించడంతో స్థానిక పార్టీ నాయకులతో కలిసి మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. ప్రజా స్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైనదని, ప్రతి ఓటరును చైతన్యపరచడం మన బాధ్యత అని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఎల్ ఓ లు స్థానికు లు తో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు.



# 35 ఏళ్ల విశిష్ట సేవలకు గుర్తింపుగా పి. అమరేందర్‌కు ఘన సన్మానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 30 :

దక్షిణ మధ్య రైల్వే (సౌత్ సెంట్రల్ రైల్వే)లో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (డ్రాయింగ్)గా 35 సంవత్సరాలకు పైగా విశిష్ట సేవలందించిన పి. అమరేందర్ పదవీ విరమణ సందర్భంగా అధికారులు, సహోద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, విధి నిర్వహణలో అమరేందర్ చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఇంజినీరింగ్ విభాగంలో ఆయన అందించిన విశేష సేవలకు గుర్తింపుగా పలు అవార్డులతో పాటు ప్రతిష్టాత్మక జనరల్ మేనేజర్ అవార్డును కూడా అందుకున్నారని పేర్కొన్నారు. తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో స్టేషన్ రీమోడలింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రైల్వే సిబ్బంది క్వార్టర్ల రీమోడలింగ్, డిజైన్ వంటి కీలక ప్రాజెక్టుల్లో సమర్థవంతంగా పనిచేశారని తెలిపారు. రైల్వే కార్యకలాపాల సామర్థ్యాన్ని పెంపొందించడం, భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం కోసం వినూత్న ఆలోచనలు, సృజనాత్మక సూచనలు అందిస్తూ సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని అన్నారు. పదవీ విరమణ అనంతరం పి. అమరేందర్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఆనందమైన జీవితాన్ని గడపాలని అధికారులు, సహోద్యోగులు ఆకాంక్షిస్తూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.




# జిల్లా విద్యాభివృద్ధే లక్ష్యంగా డీఈఓ అధ్యక్షతన సమన్వయ సమావేశం...

### జి.ఓ. 25 ప్రకారం వర్క్ అడ్జస్ట్‌మెంట్ అమలుపై చర్చ...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 30

జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) కె రాము అధ్యక్షతన జిల్లా కలెక్టర్ పరిపాలన కార్యాలయాల సముదాయం ఐడిఓఎస్ లో వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యుల, జిల్లాలోని అన్ని మండలాల మండల విద్యాధికారుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొదటగా పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో జిల్లా నాలుగ స్థానంలో నిలవడం, అలాగే ట్రిపుల్ ఐటి సీట్ల సాధనలో జిల్లా రాష్ట్ర స్థాయి లో రెండవ స్థానం నిలవడం పై జిల్లా విద్యాశాఖాధికారి కి రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షప్రధాన కార్యదర్శులు వేల్పుల స్వామి యాదవ్, ఎనగందుల రాజేంద్రప్రసాద్, మండల విద్యాధికారులు, అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షప్రధాన కార్యదర్శులు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విద్యారంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా జి.ఓ. నెం. 25 నిబంధనల మేరకు వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియను పారదర్శకంగా, న్యాయబద్ధంగా అమలు చేయాల్సిన అవసరాన్ని సంఘాల ప్రతినిధులు ప్రస్తావించారు. విద్యార్థుల విద్యకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ఉపాధ్యాయుల సేవలను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా




జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై కూడా సమావేశంలో అభిప్రాయాలు, సూచనలు వ్యక్తమయ్యాయి. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారులు, అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

-- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**






వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 30

వానాకాలం 2025--26 వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం నిధుల విడుదల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారం రాయికల్ మండలం అల్లిపూర్ రైతు వేదికలో రైతులతో కలిసి పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో రైతులు ప్రత్యక్షంగా వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూరైతు సంక్షేమం రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులు సాగు పనులను ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రారంభించేందుకు రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులకు అవసరమైన పెట్టుబడి సాయం, సాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, ఎరువులు, విత్తనాల లభ్యత వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూరైతులు నాణ్యమైన విత్తనాలు, ధ్రువీకరించిన ఎరువులు వినియోగించి శాస్త్రీయ విధానాల్లో సాగు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తూ అధిక దిగుబడులు సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు.

**అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ**

ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు భరోసా పథకం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రభుత్వం జమ చేస్తున్న పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు నాణ్యమైన విత్తనాలతో సకాలంలో సాగు ప్రారంభించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి పంటల సాగు, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ధ్రువీకరించిన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, తహసీల్దార్, మండల వ్యవసాయ శాఖ అధికారి ముక్తేశ్వర్, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హటావో సింగరేణి బచావో

**-సింగరేణి పరిరక్షణ టీబీజీకేఎస్ ధ్యేయం -**

**నేటి సదస్సును విజయవంతం చేయండి**

**టిబిజికేస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి**

వార్త మిర్రర్ మందమర్రి జూన్ 30:

కాంగ్రెస్ హటావో సింగరేణి బచావో అనే నినాదంతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణి పరిరక్షణ సదస్సులు నిర్వహిస్తున్నదని, అందులో భాగంగానే బెల్లంపల్లి రీజియన్ కు సంబంధించి జులై 1న ఎంఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహిస్తున్న సదస్సు ను సింగరేణి కార్మికులు విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో ముఖ్య అతిథిగా తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అయినటువంటి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారని, అలాగే తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ తో పాటుగా నాలుగు నియోజకవర్గాల ఇన్చార్జిలు ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, దుర్గం చిన్నయ్య, బాల్క సుమన్ అలాగే దివాకర్ రావు లు హాజరవుతున్న ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన రెండున్నర సంవత్సరాలలో సింగరేణి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందన్నారు. 30 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో సింగరేణి ఆర్థికంగా దివాలా తీసిందన్దారు. సింగరేణిలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలపై మాజీమంత్రి హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయబోతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అంటే అబద్ధాలు అసత్యాలు, కాంగ్రెస్ అంటేనే దాచుకో దోచుకో, కాంగ్రెస్ అంటేనే స్కాములు స్కీములు, అవినీతి అక్రమాలు అని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ వచ్చినటువంటి 30 నెలల కాలంలో సింగరేణిని ఆర్థికంగా దివాలా తీసి మళ్ళీ నష్టాల్లోకి తీసుకెళ్లి ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు కమీషన్ల కోసం ఆశపడి ఎక్కువ టెండర్ కు ఇచ్చినటువంటి సంస్కృతి మొదలయిందని, ధీనివల్ల కోట్ల రూపాయలు

**సింగరేణి సంస్థ ఆర్థిక నష్టం జరుగుతుందని,**

రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కి సంబంధించిన ప్రైవేట్ సంస్థకు కొత్తగూడెంలోని వీకే మైన్ అక్రమంగా కట్టబెట్టేందుకు కుట్ర పన్నడం దుర్మార్గమని అన్నారు. నైని బ్లాక్ ను తన అస్మదీయులకు అప్పగించేందుకు బొగ్గు సంస్థలో ఎక్కడ లేని విధంగా సైట్ విజిట్ నిబంధన తీసుకువచ్చాడని మండిపడ్డారు. వీకేమైన్ నైన్ బ్లాక్ ల అక్రమ కేటాయింపులపై బిఆర్ఎస్, టీబీజీకేఎస్ లు ఆందోళనలకు సిద్ధం అవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిందని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్, టీబీజీకేస్ ఆందోళనతోనే టెండర్లు రద్దయి సింగరేణి సంస్థకు లబ్ధి



చేకూరిందని అన్నారు. సింగరేణి గుర్తింపు ఎన్నికల సందర్భంగా కార్మికులకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నిలబెట్టుకున్న చరిత్ర గుర్తించడం ఎఐటియుసి, ప్రాతినిధ్య సంఘం

ఐఎన్టీయూసీలకు లేదని విరుచుకుపడ్డారు. సింగరేణిలో విద్యుత్ ఉత్పత్తి కోసం నిర్మల్ పవర్ స్టేషన్లు నెలకొల్పినప్పటికీ విద్యుత్ వినియోగదారులు లేక ఉత్పత్తి అయిన కరెంటు వృధాగా పోతుందని ఫలితంగా సంస్థ తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఓపెన్ కాస్ట్, భూగర్భంలో కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలు సౌకర్యాలు లేకపోవడంతో ఆశించిన ఉత్పత్తి విఘాతం కలుగుతుందని కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. సింగరేణిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి పై తప్పుడు లెక్కలు చూపుతూ సంస్థను ఇవాళ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో చేపట్టిన దానికంటే అధిక ఊపు ఉత్పత్తిని సాధించామని గొప్పలు చెప్పుకునేందుకు లేని ఉత్పత్తిని ఉన్నట్టు సూక్తులు గత సంవత్సరం సంబంధించిన ఉత్పత్తి టాక్లను ప్రస్తుత సంవత్సరం కట్టి సింగరేణిని తీవ్ర నష్టం చేస్తున్నారని అధికారుల తీరుపై ఆయన విరుచుకుపడ్డారు. సింగరేణిలో బొగ్గు అవినీతి జరిగిందని తాము ఎక్కడా చెప్పలేదని అధిక బొగ్గు ఉత్పత్తి ఎక్కడుందో చూపెట్టాలని కోరుతున్నామని ఆయన స్పష్టం చేశారు. అధికారుల దివాలకోరు విధానాల మూలంగా సంస్థ కార్తికే ఇబ్బందులు చిక్కుకున్న అన్నారు కార్మికుల వేదనాల కోసం ఓవర్ డ్రాఫ్ట్ లు తీసుకోవాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు సింగరేణి పరిరక్షణ కోసం కార్మికుల హక్కుల సాధన కోసం టీవీ జీకే టీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది అన్నారు దీనిలో భాగంగా నిర్వహిస్తున్న సింగరేణి పరిరక్షణ సదస్సుకు కార్మికులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, ఓ రాజశేఖర్, భూపెల్లి కనకయ్య, బర్ల సదానందం, బోరిగాం వెంకటేష్, కొంగల తిరుపతిరెడ్డి, శేఖర్ ,

**సిపెల్లి సాగర్ లు పాల్గొన్నారు.**


# ఒక విద్యార్థి ఉన్నత స్థానానికి చేరుకున్నప్పుడు గురువు పొందే ఆనందం అమూల్యమైనది..

**సూర్యాపేట ఎస్పీ కే. నరసింహ**

**ఉపాధ్యాయుడు**

**దోటి రాములు అండాలు ఘన వీడ్కోలు**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 30

తనకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నత స్థానానికి చేర్చిన గురువు రిటైర్మెంట్ వేడుకకు ఆ శిష్యుడు 'ఖాకీ' యూనిఫాంలో వచ్చాడు.ఒక జిల్లాకు ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ, గురువు ముందు సామాన్య శిష్యుడిగా నిలబడి వందనం చేశాడు. చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో భౌతికశాస్త్ర స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన దోటి రాములు -- అండాలు ఆత్మీయ వీడ్కోలు సభలో ఈ అపురూప దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై తన గురువును ఘనంగా సత్కరించారు. ?గురువుల సేవలు చిరస్మరణీయం ఎస్పీ నరసింహ ఈ సందర్భంగా ఎస్పీ కే. నరసింహ మాట్లాడుతూ తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం తన జీవితంలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైందని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది వారేనని కొనియాడారు. దోటి రాములు అండాలు తన సుదీర్ఘ సేవా కాలంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చారని, ఆయన సేవలు ఎల్లప్పుడూ చిరస్మరణీయంగా ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు. "ఒక విద్యార్థి ఉన్నత స్థానానికి చేరుకున్నప్పుడు గురువు పొందే ఆనందం అమూల్యమైనది.ఈ రోజు నా గురువు గారిని సత్కరించుకునే భాగ్యం కలగడం నా పూర్వజన్మ సుకృతం." సూర్యాపేట ఎస్పీ నరసింహ తెలిపారు.?అందరికీ కృతజ్ఞతలు : రాములు -- అండాలు ?సత్కారం గ్రహించిన అనంతరం ఉపాధ్యాయుడు దోటి రాములు -- అండాలు మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. తన సుదీర్ఘ ఉపాధ్యాయ ప్రస్థానంలో సహకరించిన విద్యాశాఖ అధికారులు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను పాఠాలు చెప్పిన విద్యార్థి ఈ రోజు దేశాన్ని రక్షించే ఐపీఎస్ అధికారిగా వచ్చి తనను సత్కరించడం ఉపాధ్యాయుడిగా తన జీవితాన్ని ధన్యం చేసిందని ఆనందం వ్యక్తం చేశారు.?ఈ వీడ్కోలు మహోత్సవంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాములు అండాలు దంపతులను ఘనంగా సన్మానించి, శేష జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థులు





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 30

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు తాలూకా శ్రీరామ్, గుమ్మడి అక్షర ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కృషి,పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని ఈ విద్యార్థులు నిరూపించారని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, మల్లేశం, నాగరాజు, పద్మజ, తిరుమల గంగాధర్ శివానందం యాస్మిన్ ఫాతిమా శ్రీకాంత్ అభినందించి, వారి ఉన్నత విద్యాభ్యాసం లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ఈ విజయం పాఠశాలలో ఆనందోత్సాహాలను నింపగా, తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.




# పొలాస లో వ్యవసాయ సాంకేతిక మార్కెట్ అనుసంధాన కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 30

వ్యవసాయ సాంకేతిక మార్కెట్ అనుసంధాన కార్యక్రమంను ఆగ్రిహబ్, హైదరాబాద్,ఎస్ బి ఐ అరిష్ ల్యాబ్ అధ్వర్యములో అగ్రి ఇన్నోవేషన్ స్ట్రోక్, పోలాస, జగిత్యాల, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అధ్యక్షతన, వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో తేది 30/06/2026, మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రకాల (స్టాప్టట్ కంపెనీలు) అంకుర సంస్థలైన, ఎక్స్ – మిషన్ వారు, డెల్టా థింగ్స్ వారు వివరించారు. సరికొత్త వ్యవసాయ యంత్రాలను (మట్టి –హ్వాన్ మైక్రో (ట్రాక్టర్ రోబోట్రీ) గురించి రైతులకి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో అగ్రిహబ్ మేనేజింగ్ డైర్బెర్ డా. జి వెంకటేశ్వర్లు, ఎస్ బి ఐ అరిసా ,ప్రాజెక్ట్ హెడ్ డా.జెల్లా సత్యనారాయణ, అలాగే శ్రీ వి. వెంకట నారాయణ, రిజినల్ మెనెజర్, ఎస్ బి ఐ, తెలంగాణ డిస్ట్రిక్ట్ డివిజనల్ మేనేజర్ , దీపక్, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహా సంచాలకులు డా . ఎ.వెంకట్ రెడ్డి,అసోసియేట్ డీన్ డా.జె.సురేష్, డా.వై స్వాతి, ఇనో?న్నేషన్ స్పోక్ సి. ఇ. ఓ ముకేశ్, రూరల్ కో ఆర్డినేటర్ దివ్య, సుమారుగా వంద మంది రైతులు, వివిధ ఎఫ్. పి ఓ లనుండి రైతులు పాల్గొన్నారు.



# నేలపట్లలో సీసీ రోడ్ల నిర్మాణం పనులు.. ప్రారంభించిన.. ?సర్పంచ్ గంగాపురం వసంత నగేష్ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 30 చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం రోజున సర్పంచ్ గంగాపురం వసంత నగేష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం సర్పంచ్ గంగాపురం వసంత నగేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.? అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలి.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్నం బాలరాజు,వార్డు సభ్యులు బుట్టి స్రవంతి బాలరాజ్, దబ్బడి ఉపేందర్, పాలమాకుల కవిత నర్సింగ్,మాజీ సర్పంచ్ గుండు మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బత్తుల శంకర్, మాజీ ఉపసర్పంచ్ పాలమాకుల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కోడం రాములు, గుర్రం శ్రీనివాసులు, తడక ఆంజనేయులు, కాసోజి శంకరాచారి, గంజి సురేష్, భావనపల్లి రాజు, చౌట లింగస్వామి, భావనపల్లి రమేష్, కాలనీ వాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# 17వ వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ

**కౌన్సిలర్ ఉమామహేశ్వరి, కో-ఆప్షన్ మెంబర్ గంగరాములు**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 30

మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చౌటుప్పల్ పురపాలక సంఘం 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి-సాయిలు, అన్ని అన్నారు. చౌటుప్పల్ పురపాలక సంఘం 17వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ చీరల' పంపిణీ కార్యక్రమం మంగళవారం రోజున చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని-రమేష్ గౌడ్ వార్డులోని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కొనియాడారు. ముఖ్యంగా ఇందిరమ్మ క్యాంటీన్లు, ఇందిరమ్మ హౌసింగ్, మహిళా శక్తి, గృహ జ్యోతి పథకాలతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వారు గుర్తు చేశారు. ప్రతి మహిళా స్థిరమైన ఉపాధి అవకాశాలు పొందాలని అన్నారు. ఎమ్మెల్యే, పురపాలక సంఘం చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి, వారి సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ పస్తం గంగ రాములు,టీపీసీసీ జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్, నల్లబెల్లి కిషన్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, ముత్యాల మహాలక్ష్మి, మహిళా సంఘం ఆర్పీ అంతటి అలివేలు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.